ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

గురువారం 30-04-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 318 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# టీడీపీ నూతన శకం

## వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్ ప్రమాణం

### సీఎం చంద్రబాబు కీలక దిశానిర్దేశం

**న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం):** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతనంగా ఎంపికైన 252 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ నూతన కమిటీలో మంత్రి నారా లోకేష్ టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు.



# 'జనాగ్రహ సభ'గా మోడీ సభ

## మోడీ తెలంగాణ పర్యటన వెనుక పక్కా పొలిటికల్ స్కెచ్


2 లో

న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోడీ టూర్ పొలిటికల్ హీట్ పెంచుతోంది. పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కోసం ఈ నెల 10వ తేదీన తెలంగాణకు రాబోతున్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చాక తొలిసారి మోడీ తెలంగాణ గడ్డపై అడుగుపెట్టబోతున్న నేపథ్యంలో బిగ్ బాస్ మోడీ కోసం తెలంగాణ బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. అధికారిక కార్యక్రమాల అనంతరం పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తోంది. అయితే ఈ సభకు 'జనాగ్రహ సభ'గా రాష్ట్ర బీజేపీ నేతలు నామకరణం చేశారు. ఈ సభ కోసం రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుంచి సుమారు 3 లక్షల మంది జనసమీకరణ చేసేందుకు బీజేపీ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఇవాళ సాయంత్రం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్ రావు భేటీ కాబోతున్నారు. మోడీ సభకు ఏర్పాట్లు, జనసమీకరణపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

# కవిత వ్యాఖ్యల కలకలం

## కేసీఆర్ మౌనం మిస్టరీ




- గులాబీ గూటిలో టెన్షన్
- నేతల్లో అంతర్గత విభేదాలు
- కేడర్‌లో కన్ఫ్యూజన్
- స్పందనపై ఆంక్షలు
- వ్యూహమా.. లేక సంక్షోభమా?
- పార్టీ లైన్‌పై సందేహం
- సమావేశంలోనూ సైలెన్స్
- విశ్లేషకుల భిన్న అభిప్రాయాలు
- కేటీఆర్ పరోక్ష స్పందన
- క్లారిటీ కోసం కేడర్ ఎదురు చూపులు

**న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఇటీవల కొత్త పార్టీ ప్రారంభోత్సవం సందర్భంగా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. కేసీఆర్‌ను ఉద్దేశించి ఆమె చేసిన కామెంట్స్ ఆయన అభిమానుల్లో తీవ్ర కోపాన్ని తెచ్చాయి. గ్రామ స్థాయి కేడర్ నుంచి రాష్ట్ర స్థాయి నేతల వరకూ ఆ వ్యాఖ్యలపై లోలోపల భగ్గుమంటున్నారు. కానీ, కవిత వ్యాఖ్యలు చేసిన సందర్భంలో బీఆర్‌ఎస్‌కు చెందిన ఏ లీడర్ సైతం స్పందించలేదు. కవితను విమర్శించలేదు. ఆమె కామెంట్స్‌పై ఎవరూ మాట్లాడొద్దని అధిష్టానం సీరియస్‌గా ఆదేశాలు ఇవ్వడంతో ఎవరూ స్పందించలేదని తెలిసింది. సోమవారం కేసీఆర్ అధ్యక్షతన పార్టీ కీలక సమావేశం నిర్వహించారు. ఇంత పెద్ద సమావేశంలోనైనా కవిత వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందిస్తారేమోనని అంతా అనుకున్నారు. కానీ.. అసలు ఆమె పేరు సైతం ప్రస్తావించకుండానే సమావేశాన్ని ముగించేశారు. నాయకత్వం మౌనం వెనుక వ్యూహమా? లేక అంతర్గత గందరగోళమా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి.

సాధారణంగా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు వెలువడితే పార్టీలు వెంటనే స్పందించి తమ స్టాండ్‌ను క్లియర్ చేస్తాయి. కానీ.. ఈసారి బీఆర్‌ఎస్ నుంచి అలాంటి రియాక్షన్ కనిపించలేదు. కవిత చేసిన వ్యాఖ్యలపై అధికారిక ప్రకటన లేకపోవడం, నాయకులు వ్యక్తిగతంగానూ మాట్లాడటానికి దూరంగా ఉండటం గమనార్హం. పార్టీ లోపలే నేతలు రెండు మైండ్‌సెట్‌లలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒక వర్గం కవిత వ్యాఖ్యలను సమర్థించాలనే భావనలో ఉండగా, మరో వర్గం దూరంగా ఉండడమే మంచిదని భావిస్తోంది. దీంతో కౌంటర్ ఇవ్వాలా? లేక సైలెంట్‌గా ఉండాలా? అన్న సందిగ్ధత పరిస్థితి నెలకొన్నట్టు తెలుస్తోంది. ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలోనూ పార్టీ అధినేత కేసీఆర్ ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. సాధారణంగా కీలక విషయాలపై దిశానిర్దేశం ఇచ్చే కేసీఆర్ మౌనం పాటించడం వెనుక రాజకీయ లెక్కలున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది విశ్లేషకులు దీన్ని వేచి చూడే ధోరణిగా భావిస్తున్నారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్ మౌనం రెండు కోణాల్లో చర్చకు వస్తున్నది. వివాదం మరింత పెరగకుండా వ్యూహాత్మకంగా సైలెంట్‌గా ఉండడం ఒకటైతే.. పార్టీ లోపలే ఏకాభిప్రాయం లేకపోవడం మరొకటి అని సమాచారం. వీటిలో ఏది నిజమో స్పష్టత లేకపోయినా, ఈ మౌనం మాత్రం రాజకీయంగా పార్టీకి సవాల్‌గా మారింది. కవిత వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ స్పష్టమైన స్టాండ్ తీసుకుంటుందా? లేక ఇదే మౌనం కొనసాగిస్తుందా? అన్నది ఇప్పుడు మరింత ఆసక్తికరంగా మారింది. పార్టీ నాయకత్వం త్వరలో క్లారిటీ ఇస్తేనే కేడర్‌లో ఉన్న కన్ఫ్యూజన్ తొలిగే అవకాశం ఉన్నదని క్షేత్రస్థాయి నుంచి వినిపిస్తున్న మాట.

మిగతాది 2 లో..

# కొత్త చట్టాలు అవసరం లేదు

## హేట్ స్పీచ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు



2 లో

**న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం):** దేశంలో విద్వేష పూరిత ప్రసంగాలను అరికట్టేందుకు అదనపు మార్గదర్శకాలు, ప్రత్యేక రక్షణలు కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ల బ్యాచ్‌ను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ, హేట్ స్పీచ్ నేరాలను ఎదుర్కోవడానికి ప్రస్తుత చట్టాల్లో ఎలాంటి చట్టపరమైన శూన్యత లేదని స్పష్టం చేసింది. భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ/బిఎన్ఎస్), ఇతర క్రిమినల్ చట్టాల్లోని నిబంధనలు శత్రుత్వాన్ని ప్రోత్సహించే చర్యలను ప్రజా శాంతికి భంగం కలిగించే నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోగలవని ధర్మాసనం అభిప్రాయపడింది.

కొత్త నేరాలను సృష్టించడం, వాటికి శిక్షలను ఖరారు చేయడం పూర్తిగా శాసనసభ పరిధిలోని అంశమని, న్యాయస్థానాలు సొంతంగా చట్టాలను రూపొందించలేవని కోర్టు ఈ సందర్భంగా గుర్తుచేసింది. అధికారాల విభజన సిద్ధాంతం ప్రకారం, ప్రభుత్వం కొత్త చట్టం చేయాలని కోర్టులు బలవంతం చేయలేవని స్పష్టం చేసింది.

# ఏపీలో తీరిన 'పెట్రోల్, డీజిల్' కష్టాలు

## 90% బంకుల్లో ఇంధన సరఫరా పునరుద్ధరణ!




2 లో

**న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని రోజులుగా వాహనదారులను ఆందోళనకు గురి చేసిన పెట్రోల్, డీజిల్ సమస్య ముగింపు దశకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సరఫరా వ్యవస్థ తిరిగి గాడిలో పడటంతో రాత్రి 7 గంటల సమయానికి దాదాపు 90 శాతం బంకుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు తెలిపారు. చమురు సంస్థలు అర్ధరాత్రి నుంచే నిరంతరాయంగా ట్యాంకర్ల ద్వారా నిల్వలను పంపడంతో బంకుల వద్ద వాహనాల రద్దీ గణనీయంగా తగ్గింది. ఇంధన కొరత లేదని ప్రభుత్వం, అధికారులు పదేపదే స్పష్టం చేయడంతో ప్రజల్లో 'ప్యానిక్' కొనుగోళ్లు తగ్గి, పరిస్థితి అదుపులోకి వచ్చిందని బంక్ యజమానులు వెల్లడించారు.

# నేడే టెన్త్ రిజల్ట్స్

## పేరెంట్స్, స్టూడెంట్స్‌కు అధికారుల కీలక సూచన



2 లో

# తోలు తీస్తానన్నారు కదా?

## రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ

**న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం):** కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ పెద్ద బోగస్ అని ఎన్నికల వేళ చెప్పిందొకటి, అధికారంలోకి వచ్చాక చేసేది మరొకటని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు అన్నారు. పంటల కొనుగోళ్లపై ఇవాళ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం కుప్పలు తెప్పలుగా వస్తున్నా ఇంకా కొనుగోళ్లు ఎందుకు మొదలు పెట్టలేదని ప్రశ్నించారు. తాలు పేరిట తరుగు తీస్తే తోలు తీస్తా అన్న సీఎం రేవంత్ రెడ్డి.. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి చూడాలన్నారు. మిల్లుల దగ్గర కూడా బస్తాకు కిలో, రెండు కిలోల తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారు. ఎండల్లో రైతులు మాడిపోతున్నా ప్రభుత్వానికి సోయి లేదా? అని నిలదీశారు.


2 లో

# "కొత్త చట్టాలు అవసరం లేదు

## హేట్ స్పీచ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం): దేశంలో విద్వేష పూరిత ప్రసంగాలను అరికట్టేందుకు అదనపు మార్గదర్శకాలు, ప్రత్యేక రక్షణలు కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ల బ్యాచ్‌ను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ, హేట్ స్పీచ్ నేరాలను ఎదుర్కోవడానికి ప్రస్తుత చట్టాల్లో ఎలాంటి చట్టపరమైన శూన్యత లేదని స్పష్టం చేసింది. భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ/బీఎన్ఎస్), ఇతర క్రిమినల్ చట్టాల్లోని నిబంధనలు శత్రుత్వాన్ని ప్రోత్సహించే చర్యలను ప్రజా శాంతికి భంగం కలిగించే నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోగలవని ధర్మాసనం అభిప్రాయపడింది.

కొత్త నేరాలను సృష్టించడం, వాటికి శిక్షలను ఖరారు చేయడం పూర్తిగా శాసనసభ పరిధిలోని అంశమని, న్యాయస్థానాలు సొంతంగా చట్టాలను రూపొందించలేవని కోర్టు ఈ సందర్భంగా గుర్తుచేసింది. అధికారాల విభజన సిద్ధాంతం ప్రకారం, ప్రభుత్వం కొత్త చట్టం చేయాలని కోర్టులు బలవంతం చేయలేవని స్పష్టం చేసింది. అయితే, మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ప్రస్తుతమున్న చట్టాలకు ఏవైనా సవరణలు, మార్పులు అవసరమా అనే విషయాన్ని పరిశీలించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు సూచించింది. సమస్య చట్టాల కొరతలో లేదని, అందుబాటులో ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంలోనే లోపం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది.

హేట్ స్పీచ్, పుకార్లు నేరుగా దేశంలోని సౌభ్రాతృత్వం, రాజ్యాంగ క్రమాన్ని దెబ్బతీస్తాయని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. 2020లో కొన్ని మీడియా ఛానెళ్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా మతపరమైన విద్వేషాలు వ్యాప్తి చెందుతున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం ఈ తీర్పు వెలువడింది. గతంలో హేట్ స్పీచ్‌పై సుమోటోగా కేసులు నమోదు చేయాలని రాష్ట్రాలను ఆదేశించిన కోర్టు, తాజాగా అదనపు మార్గదర్శకాల అవసరం లేదని స్పష్టం చేస్తూ ఈ పిటిషన్లను ముగించింది.

# తోలు తీస్తానన్నారు కదా?

## రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ



న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం): కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ పెద్ద బోగస్ అని ఎన్నికల వేళ చెప్పిందొకటి, అధికారంలోకి వచ్చాక చేసేది మరొకటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు అన్నారు. పంటల కొనుగోళ్లపై బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం కుప్పలు తెప్పలుగా వస్తున్నా ఇంకా కొనుగోళు ఎందుకు మొదలు పెట్టలేదని ప్రశ్నించారు. తాలు పేరిట తరుగు తీస్తే తోలు తీస్తా అన్న సీఎం రేవంత్ రెడ్డి.. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి చూడాలన్నారు. మిల్లుల దగ్గర కూడా బస్తాకు కిలో, రెండు కిలోల తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారు. ఎండల్లో రైతులు మాడిపోతున్నా ప్రభుత్వానికి సోయి లేదా? అని నిలదీశారు.

ధాన్యం డబ్బులతో పాటే బోనస్ ఇవ్వండి: మాట ఇచ్చిన ప్రకారం సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వెంటనే ధాన్యం డబ్బులతో పాటే ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. పొద్దుతిరుగుడు రైతుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? 20 రోజులుగా కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారన్నారు. కేంద్రం పావు వంతు మాత్రమే పొద్దుతిరుగుడు కొనుగోలు చేసింది, మిగతా 1.20 లక్షల క్వింటాళ్లను రాష్ట్ర ప్రభుత్వమే బేషరతుగా కొనాలన్నారు. శనగ రైతుల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు శనిలా మారాయి. కేంద్రాల్లో కొర్రీలు పెట్టి పూర్తిగా కొనుగోళ్లు నిలిపివేశారని శనగలకు మద్దతు ధర రూ. 5,875 ఉంటే, ప్రభుత్వం కొనకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులకు మూడు, నాలుగు వేలకే రైతులు అమ్ముకునే దుస్థితి వచ్చిందన్నారు.

రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం: జొన్నల కొనుగోలు కేంద్రాలు ఇంకెప్పుడు ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. కనీస మద్దతు ధర రూ. 3371 ఉంటే, ప్రైవేటు వ్యక్తులకు కేవలం రూ. 2500 కే రైతులు నష్టపోతూ అమ్ముకుంటున్నారని ఆరుగాలం శ్రమించిన మొక్కజొన్న రైతులపై వివక్ష అవసరమా? ఎకరాకు 26.50 క్వింటాళ్లే కొంటామనే నిబంధనను సడలించాలన్నారు. ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల మొక్కజొన్న పండితే మిగతా పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలి? తక్షణమే అన్ని రకాల పంటలను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలి. లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# 'జనాగ్రహ సభ'గా మోడీ సభ

## మోడీ తెలంగాణ పర్యటన వెనుక పక్కా పొలిటికల్ స్కెచ్



న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోడీ టూర్ పొలిటికల్ హీట్ పెంచుతోంది. పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కోసం ఈ నెల 10వ తేదీన తెలంగాణకు రాబోతున్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చాక తొలిసారి మోడీ తెలంగాణ గడ్డపై అడుగుపెట్టబోతున్న నేపథ్యంలో బిగ్ బాస్ మోడీ కోసం తెలంగాణ బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. అధికారిక కార్యక్రమాల అనంతరం పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తోంది. అయితే ఈ సభకు 'జనాగ్రహ సభ'గా రాష్ట్ర బీజేపీ నేతలు నామకరణం చేశారు. ఈ సభ కోసం రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుంచి సుమారు 3 లక్షల మంది జనసమీకరణ చేసేందుకు బీజేపీ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఇవాళ సాయంత్రం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్ రావు భేటీ కాబోతున్నారు. మోడీ సభకు ఏర్పాట్లు, జనసమీకరణపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

బల్దియా సమరశంఖం: మోడీ పర్యటన తెలంగాణ రాజకీయాల్లో బిగ్గెస్ట్ టర్నింగ్ కాబోతోందని బీజేపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల సమరం ముగించుకుని తెలంగాణ గడ్డపై ప్రభుత్వ కార్యక్రమాల కోసం అడుగుపెడుతున్న వేళ ఈ పర్యటన ద్వారా వీలైనంత మేరకు పొలిటికల్ మైలేజ్ సాధించుకునేందుకు కమలనాథులు స్కెచ్ వేస్తున్నారు. ప్రధాని రాకతో బీజేపీ బల్దియా సమరానికి నాంది పలుకుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలే టార్గెట్?గా మోడీ ఎలాంటి అస్త్రాలు ప్రయోగించబోతున్నారు అనేది సర్వత్రా ఉత్కంఠగా మారుతోంది.

కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంపై ఎటాక్: ఈ సభ ద్వారా కాంగ్రెస్, బీఆర్ఎస్ పై మోడీ తీవ్ర స్థాయిలో ఎటాక్ చేయబోతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఇటీవల పార్లమెంట్ వేదికగా వీగిపోయిన మహిళా రిజర్వేషన్ అంశానికి సంబంధించిన బిల్లు అంశంతో ప్రత్యర్థులపై విరుచుకుపడతారనే టాక్ వినిపిస్తోంది. దీంతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లపై కాషాయజెండాలను రెపరెపలాడించేలా మోడీ స్పీచ్ రూపంలో తెలంగాణ బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నువ్వా నేనా అన్నట్లు ప్రధాన పార్టీల మధ్య రాష్ట్ర రాజకీయం సాగుతున్న వేళ జనాగ్రహ సభలో మోడీ ఎవరిపై విరుచుకుపడతారు అనేది వేచి చూడాలి.

# టీడీపీ నూతన శకం

## వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్ ప్రమాణం..

## సీఎం చంద్రబాబు కీలక దిశానిర్దేశం

మొదటి పేజీ తరువాయి



సీనియారిటీ, నిబద్ధత, సమర్థతను ప్రాతిపదికగా తీసుకుని, సామాన్య కార్యకర్తలకు కూడా ఈ కార్యవర్గంలో ప్రాధాన్యత కల్పించామని చంద్రబాబు పేర్కొన్నారు.

కార్యకర్తలే పార్టీ ప్రాణం: మీసం మెలేసి నిలబడాలని పిలుపు

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యకర్తలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. తెలుగుదేశం కార్యకర్త ఎవరికీ తలొగ్గడని, ధైర్యంగా నిలబడతాడని ఆయన కొనియాడారు. దేశంలోనే అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ టీడీపీ అని, ప్రతి పోలింగ్ బూత్‌లోనూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో నారా లోకేష్ పార్టీలో ప్రక్షాళన తీసుకొచ్చి కార్యకర్తలకు బీమా కల్పించడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. వచ్చే ఎన్నికల్లో 2024లో సాధించిన ఓట్ల కంటే మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

ఏపీ బ్రాండ్ రీ-క్రియేషన్: ఏఐ హబ్‌గా విశాఖపట్నం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరియు అభివృద్ధిపై స్పందిస్తూ, వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను కేంద్ర సహకారంతో తాము గట్టెక్కించామని సీఎం తెలిపారు. అప్పులను రీషెడ్యూల్ చేసి, కేంద్ర పథకాలను పునరుద్ధరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చామని చెప్పారు. భవిష్యత్తులో విశాఖపట్నం నగరాన్ని 'ఏఐ హబ్'గా తీర్చిదిద్దుతామని, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన వంటి సంస్కరణలతో ముందుకెళ్తున్నామని వెల్లడించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రతి నెలా ఒకటో తేదీనే డీబీటీ ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్నామని స్పష్టం చేశారు.

ప్రతిపక్షాల విద్రోహంపై యుద్ధం: గొడ్డలి పార్టీకి సంక్షేమం పట్టదు

అదే సమయంలో ప్రతిపక్ష వైసీపీ తీరుపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల క్రెడిట్‌ను దొంగిలించడానికి ఆ పార్టీ ప్రయత్నిస్తోందని, ఫేక్ ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షం అభివృద్ధికి మోకాలొడ్డుతూ, నిధులు రాకుండా అడ్డుకోవడంతో పాటు కోర్టుల్లో కేసులు వేస్తోందని ఆరోపించారు. కిల్లింగ్ మనస్తత్వం ఉన్న గొడ్డలి పార్టీకి సంక్షేమం పట్టదని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రతిపక్షాల చెడును కూడా ప్రజలకు వివరించాలని కార్యవర్గ సభ్యులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

పార్టీ నేతలకు సీఎం క్లాస్..

చిన్న చిన్న విషయాలకు నేతలు గొడవలు పడొద్దని సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ నేతలకు క్లాస్ తీసుకున్నారు. ఫ్లెక్సీలు, ఫొటోల వద్ద వివాదాలు వద్దని సూచించారు. రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు తప్పు చేస్తే దాని ప్రభావం రాష్ట్రమంతటా ఉంటుందన్నారు. కేంద్రమంత్రులు తప్పు చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వార్తలొస్తాయన్నారు. ఈ విషయంలో ఎవ్వరినీ ఉపేక్షించేదే లేదని, అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ నేతలను సున్నితంగా హెచ్చరించారు. ఎవరు ఏం మాట్లాడినా ఒకటికి రెండుసార్లు ఆలోచించుకుని మాట్లాడాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి రావాలంటే అందరినీ గౌరవించాలని, పార్టీ గౌరవాన్ని, ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచేలా నడుచుకోవాలని తెలిపారు.

# ఏపీలో తీరిన 'పెట్రోల్, డీజిల్' కష్టాలు..

## 90% బంకుల్లో ఇంధన సరఫరా పునరుద్ధరణ!





న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని రోజులుగా వాహనదారులను ఆందోళనకు గురి చేసిన పెట్రోల్, డీజిల్ సమస్య ముగింపు దశకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సరఫరా వ్యవస్థ తిరిగి గాడిలో పడటంతో రాత్రి 7 గంటల సమయానికి దాదాపు 90 శాతం బంకుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు తెలిపారు. చమురు సంస్థలు అర్ధరాత్రి నుంచే నిరంతరాయంగా ట్యాంకర్ల ద్వారా నిల్వలను పంపడంతో బంకుల వద్ద వాహనాల రద్దీ గణనీయంగా తగ్గింది. ఇంధన కొరత లేదని ప్రభుత్వం, అధికారులు పదేపదే స్పష్టం చేయడంతో ప్రజల్లో 'ప్యానిక్' కొనుగోళ్లు తగ్గి, పరిస్థితి అదుపులోకి వచ్చిందని బంక్ యజమానులు వెల్లడించారు.

ముఖ్యంగా వ్యవసాయ పనులకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వరి కోతలు, ఆక్వా రంగం అవసరాల కోసం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక కూపన్లు జారీ చేస్తూ డీజిల్ సరఫరాను క్రమబద్ధీకరించారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా బాటిళ్లు, టిన్నులు లేదా ప్లాస్టిక్ క్యాన్లలో ఇంధనం పోయడాన్ని అధికారులు కఠినంగా నిషేధించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, వినియోగదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది.

# ఇందిరాపురం లో భారీ అగ్ని ప్రమాదం..

## 10 ప్లాట్లలో చిక్కుకున్న ప్రజలు



న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం): యూపీలోని ఘజియాబాద్ సమీపంలోని ఇందిరాపురంలో అభయ్ ఖండ్ ప్రాంతంలో ఉన్న గౌర్ గ్రీన్ అవెన్యూ సొసైటీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి కలకలం సృష్టించాయి. అపార్ట్‌మెంట్ సముదాయంలోని 9, 10వ అంతస్తుల్లో ప్రారంభమైన మంటలు వేగంగా పక్కనే ఉన్న సుమారు 8 నుండి 10 ఫ్లాట్లకు విస్తరించడంతో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. నల్లటి పొగ ఆకాశాన్ని చుట్టుముట్టడంతో సమీపంలోని ఢిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్‌వే నుండి కూడా మంటలు స్పష్టంగా కనిపించాయి.

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది పలు ఫైర్ టెండర్లతో ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అపార్ట్‌మెంట్‌లో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.

# నేడే టెన్త్ రిజల్ట్స్.. పేరెంట్స్, స్టూడెంట్స్‌కు

## అధికారుల కీలక సూచన

న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ పదో తరగతి విద్యార్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడనుంది. 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన పబ్లిక్ పరీక్షల ఫలితాలను నేడు విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ఉదయం తన అధికారిక ఎక్స్ వేదికగా ఈ ఫలితాలను విడుదల చేయనున్నారు.

6.30 లక్షల మంది విద్యార్థులు

ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6.30 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగిన ఈ పరీక్షల కోసం ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. పరీక్షలు ముగిసిన వెంటనే సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసిన ప్రభుత్వ పరీక్షల విభాగం, ఫలితాల విడుదలకు అవసరమైన సాంకేతిక ప్రక్రియను కూడా ఇప్పటికే సిద్ధం చేసింది. అధికారిక వెబ్‌సైట్ ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సాంకేతికతను జోడిస్తూ, ఈసారి మనమిత్ర వాట్సాప్ నంబరు 9552300009 ద్వారా కూడా ఫలితాలను సులభంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. ఫలితాల ప్రకటన అనంతరం విద్యార్థుల మార్కుల జాబితాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతారు. ఉత్తీర్ణత సాధించని విద్యార్థుల కోసం సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను కూడా రేపే ప్రకటించే అవకాశం ఉంది. ఫలితాల విడుదల నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

# కవిత వ్యాఖ్యల కలకలం..కేసీఆర్ మౌనం మిస్టరీ



న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం): ఇటీవల కొత్త పార్టీ ప్రారంభోత్సవం సందర్భంగా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. కేసీఆర్‌ను ఉద్దేశించి ఆమె చేసిన కామెంట్స్ ఆయన అభిమానుల్లో తీవ్ర కోపాన్ని తెచ్చాయి. గ్రామ స్థాయి కేడర్ నుంచి రాష్ట్ర స్థాయి నేతల వరకూ ఆ వ్యాఖ్యలపై లోలోపల భగ్గుమంటున్నారు. కానీ, కవిత వ్యాఖ్యలు చేసిన సందర్భంలో బీఆర్ఎస్‌కు చెందిన ఏ లీడర్ సైతం స్పందించలేదు. కవితను విమర్శించలేదు. ఆమె కామెంట్స్‌పై ఎవరూ మాట్లాడొద్దని అధిష్టానం సీరియస్‌గా ఆదేశాలు ఇవ్వడంతో ఎవరూ స్పందించలేదని తెలిసింది. సోమవారం కేసీఆర్ అధ్యక్షతన పార్టీ కీలక సమావేశం నిర్వహించారు. ఇంత పెద్ద సమావేశంలోనైనా కవిత వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందిస్తారేమోనని అంతా అనుకున్నారు. కానీ.. అసలు ఆమె పేరు సైతం ప్రస్తావించకుండానే సమావేశాన్ని ముగించేశారు. నాయకత్వం మౌనం వెనుక వ్యూహమా? లేక అంతర్గత గందరగోళమా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి.


కేసీఆర్ మౌనం.. సంకేతాలేనా?

సాధారణంగా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు వెలువడితే పార్టీలు వెంటనే స్పందించి తమ స్టాండ్‌ను క్లియర్ చేస్తాయి. కానీ.. ఈసారి బీఆర్ఎస్ నుంచి అలాంటి రియాక్షన్ కనిపించలేదు. కవిత చేసిన వ్యాఖ్యలపై అధికారిక ప్రకటన లేకపోవడం, నాయకులు వ్యక్తిగతంగానూ మాట్లాడటానికి దూరంగా ఉండటం గమనార్హం. పార్టీ లోపలే నేతలు రెండు మైండ్‌సెట్‌లలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒక వర్గం కవిత వ్యాఖ్యలను సమర్థించాలనే భావనలో ఉండగా, మరో వర్గం దూరంగా ఉండడమే మంచిదని భావిస్తోంది. దీంతో కౌంటర్ ఇవ్వాలా? లేక సైలెంట్‌గా ఉండాలా? అన్న సందిగ్ధత పరిస్థితి నెలకొన్నట్టు తెలుస్తోంది. ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలోనూ పార్టీ అధినేత కేసీఆర్ ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. సాధారణంగా కీలక విషయాలపై దిశానిర్దేశం ఇచ్చే కేసీఆర్ మౌనం పాటించడం వెనుక రాజకీయ లెక్కలున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది విశ్లేషకులు దీన్ని వేచి చూడే ధోరణిగా భావిస్తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ మౌనం రెండు కోణాల్లో చర్చకు వస్తున్నది. వివాదం మరింత పెరగకుండా వ్యూహాత్మకంగా సైలెంట్‌గా ఉండడం ఒకటైతే.. పార్టీ లోపలే ఏకాభిప్రాయం లేకపోవడం మరొకటి అని సమాచారం. వీటిలో ఏది నిజమో స్పష్టత లేకపోయినా, ఈ మౌనం మాత్రం రాజకీయంగా పార్టీకి సవాల్‌గా మారింది. కవిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ స్పష్టమైన స్టాండ్ తీసుకుంటుందా? లేక ఇదే మౌనం కొనసాగిస్తుందా? అన్నది ఇప్పుడు మరింత ఆసక్తికరంగా మారింది. పార్టీ నాయకత్వం త్వరలో క్లారిటీ ఇస్తేనే కేడర్‌లో ఉన్న కన్ఫ్యూజన్ తొలిగే అవకాశం ఉన్నదని క్షేత్రస్థాయి నుంచి వినిపిస్తున్న మాట.

కేటీఆర్ స్పందించినా..

ఇక బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడిన తరువాత కవిత అంశంపై పరోక్షంగా స్పందించారు. కొత్త పార్టీలు వస్తుంటాయి.. పోతుంటాయి.. అంటూ కామెంట్స్ చేశారు. అంతే తప్పితే ఆమెకు సంబంధించి నేరుగా ఎలాంటి ప్రస్తావనా తీసుకురాలేదు. దాంతో అసలు కవిత విషయంలో పార్టీ లైన్ ఏంటన్న చర్చ నడుస్తున్నది. బీఆర్ఎస్ కేడర్‌లో మాత్రం అయోమయం స్పష్టంగా కనిపిస్తున్నది. సోషల్ మీడియాలో, స్థానిక స్థాయిలో ఎలా స్పందించాలో తెలియక కార్యకర్తలు ఆందోళనలో ఉన్నారు. పార్టీ నుంచి క్లియర్ మెసేజ్ రాకపోవడంతో ప్రతి ఒక్కరూ తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఏర్పడుతున్నది.

# సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్‌లో భారీ మార్పులు!




న్యూస్ డెస్క్, 29 ఏప్రిల్ (ఇది కద నిజం): పర్యావరణ పరిరక్షణ, ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగాన్ని వేగవంతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా 'సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్, 1989'కి ప్రతిపాదిత సవరణలను ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు ప్రధానంగా ఇథనాల్, బయోడీజిల్, హైడ్రోజన్ ఇంధనాల వాడకం పై దృష్టి సారించాయి.

ముసాయిదాలో ప్రధాన సవరణలు..

గాలి కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో అధిక ఇథనాల్, బయో ఫ్యూయల్ మిశ్రమ లక్ష్యాలను ప్రతిబింబించేలా సాంకేతిక ఇంధన వర్గీకరణలను అప్‌డేట్ చేశారు. ఇది దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ20 (20% ఇథనాల్ మిశ్రమం) రోలౌట్‌కు అనుగుణంగా ఉంటుంది. హైడ్రోజన్ ఇంధన వర్గీకరణను 'హైడ్రోజన్ + సిఎన్' నుండి 'హైడ్రోజన్ + సిఎన్జీ'గా మార్చారు. ఇది హైడ్రోజన్ ఆధారిత రవాణా వ్యవస్థను మరింత క్రమబద్ధీకరించడానికి దోహదపడుతుంది. అలాగే కొన్ని ఎంపిక చేసిన కేటగిరీలలోని వాహనాల 'గ్రాస్ వెహికల్ వెయిట్' పరిమితిని 3,000 కిలోల నుంచి 3,500 కిలోలకు పెంచారు. బయోడీజిల్ రిఫరెన్స్‌లను బి10 నుండి బి 100 స్థాయికి అప్‌గ్రేడ్ చేశారు. దీనివల్ల నూరు శాతం బయోడీజిల్‌ను వినియోగించే వాహనాలకు మార్గం సుగమం కానుంది.

ఉద్గార పరీక్షల పారామితులు, సాంకేతిక గుర్తులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రామాణికం చేశారు. ఈ సవరణల వల్ల వాహన తయారీ రంగంలో స్పష్టత రావడంతో పాటు, ముడి చమురు దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే, పర్యావరణ హితమైన ఇంధన విప్లవానికి ఈ ముసాయిదా గట్టి పునాది వేయనుందని విశ్లేషకులు, ప్రకృతి ప్రేమికులు అంచనా వేస్తున్నారు.

# కాశీలో మోదీ ఆధ్యాత్మిక 'పథం'



- విశ్వనాథుని ఆశీస్సులు..
- ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టులకు శ్రీకారం!

వారణాసి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సొంత నియోజకవర్గమైన వారణాసిలో బుధవారం ఘనంగా పర్యటించారు. ఆధ్యాత్మికత మరియు అభివృద్ధి మేళవింపుగా సాగిన ఈ పర్యటనలో ప్రధాని తొలుత కాశీ విశ్వనాథుని ఆలయాన్ని సందర్శించారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగానది తీరాన హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారణాసి వీధులన్నీ మోదీ నామస్మరణతో మార్మోగిపోయాయి. ప్రధాని రాకతో కాశీ క్షేత్రం సరికొత్త శోభను సంతరించుకుంది.

**అభివృద్ధి బాటలో పూర్వాంచల్**

ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం, ప్రధాని మోదీ వారణాసి ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేసే పలు ప్రతిష్టాత్మక ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టులను ప్రారంభించారు. అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన ఈ రహదారులు పూర్వాంచల్ ప్రాంతంలోని రవాణా వ్యవస్థను వేగవంతం చేయడమే కాకుండా, వాణిజ్య పరంగా కొత్త ఊపునిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, వారణాసి నుండి ఇతర నగరాలకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని ప్రధాని వెల్లడించారు.

**కాశీ పునర్వైభవం నా బాధ్యత**

అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తూ.. కాశీ నగరాన్ని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. "కాశీ కేవలం ఒక నగరం కాదు, అది ఒక జీవన సంస్కృతి. గత పదేళ్లలో కాశీలో జరిగిన అభివృద్ధి కేవలం ఆరంభం మాత్రమే. వారసత్వాన్ని కాపాడుకుంటూనే ఆధునిక వసతులను కల్పించడంలో మనం విజయం సాధించాం" అని ఆయన పేర్కొన్నారు. విశ్వనాథుని ఆశీస్సులతోనే ఈ అద్భుతమైన మార్పు సాధ్యమైందని భావోద్వేగంగా మాట్లాడారు.

**ప్రజల మద్దతుకు ధన్యవాదాలు**

సభకు హాజరైన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. తనపై చూపిస్తున్న అనంతమైన ప్రేమకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి పేదవాడికి అందుతున్నాయని, దేశం ఇప్పుడు వికసిత భారత్ దిశగా అడుగులు వేస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలు భారీ ఎత్తున రోడ్లకిరువైపులా నిలబడి ప్రధానికి ఘనస్వాగతం పలికారు.

# పెంచలకోనలో ఎక్సైజ్ చెక్ పోస్ట్.

-చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్.



నెల్లూరు జిల్లా రాపూరు (ఇది కద నిజం):-నెల్లూరు జిల్లాలోని రాపూరు మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన లో శ్రీపెనుశీల లక్ష్మీనృసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా కోనలో ఏర్పాటుచేసిన ఎక్సైజ్ చెక్ పోస్ట్ ను బుధవారం ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ శంకరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదలకూరు ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్ట్ బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు కొనసాగుతుందన్నారు. 27.04.2026 నుండి 03.05.2026 వరకు జరిగే శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పెంచలకోన లో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్ట్ వద్ద తమ సిబ్బంది పర్యవేక్షణ నిత్యం ఉంటుందన్నారు. పెంచలకోన కి వెళ్ళే వాహనాల తనిఖీ ను పర్యవేక్షించి, ఎక్కడ అనధికార మద్యం అమ్మకాలు జరగకుండా, రవాణా చేయకుండా బ్రహ్మోత్సవాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని సిబ్బంది కి సూచనలు చేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అసిస్టెంట్ కమిషనర్ దయా సాగర్, ఎక్సైజ్ సూపరింటెండ్ శ్రీనివాసులు నాయుడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, కోవూరు ఎక్సైజ్ ఎస్ఐ భాష,పొదలకూరు ఎక్సైజ్ ఎస్ఐ అంజయ్య, సిబ్బంది జిలానీ తదితరులు ఉన్నారు.

# 88% ఉత్తీర్ణతతో అదరగొట్టిన లింగంపల్లి విద్యార్థులు



శేరిలింగంపల్లి (ఇది కద నిజం): లింగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సీ పరీక్షా ఫలితాల్లో 88% ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. విద్యార్థుల ప్రతిభకు గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైలజ, ఉపాధ్యాయుడు జగన్‌తో పాటు బోధనా సిబ్బంది అంతా సమష్టిగా కృషి చేయడంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని గ్రామస్థులు కొనియాడారు. పరీక్షలకు ముందు ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులను సన్నద్ధం చేశారని తెలిపారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ జనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేటుకు దీటుగా రాణించగలరని నిరూపించారని అన్నారు. ఇలాంటి ఫలితాలతో లింగంపల్లి హైస్కూల్ జిల్లాలోనే ఆదర్శంగా నిలవాలని, భవిష్యత్తులో 100% ఫలితాలు సాధించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. విజయం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# వేంపాడులో మెగా మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన



అనకాపల్లి జిల్లా, ఏప్రిల్ 29: నక్కపల్లి మండలం వేంపాడు గ్రామంలో పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో, మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్‌కు గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. యాదగిరి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి ఉపయోగపడింది.

క్యాంప్‌ను గ్రామ స్పెషల్ ఆఫీసర్ సీతారామరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన పేద, మధ్యతరగతి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

క్యాంప్‌లో ఉచితంగా కంటి పరీక్షలు, ఈసీజీ, రక్తపోటు, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. నిపుణులైన వైద్యులు సేవలు అందించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ నిర్వహిస్తే గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులు మరింత మెరుగుపడతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. పీపుల్స్ హెల్త్ సొసైటీ, మెడికవర్ ఆస్పత్రి సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆదర్శవంతమైన సేవగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంచెం మధు, మాజీ సర్పంచ్ ఏడిద నూకరత్నం, గ్రామ నాయకులు అప్పలరాజు, ముల్లి శ్రీను, కాంద్రకోట చిన్నప్పన్న, రాజు తదితరులు పాల్గొన్నారు. మెగా మెడికల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించిన యాదగిరి నవీన్ కృషిని గ్రామ ప్రజలు అభినందించారు.

# కమ్యూనిటీ పోలీసింగ్ లో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం



కడపజిల్లా(ఇది కద నిజం)ఏప్రిల్ 29:ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పొద్దుటూరు ఏఎస్పి సూచనలతో ప్రొద్దుటూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల ప్రజా డెవలప్మెంట్ కార్యాలయంలో (ఎంపిడిఓ)కాన్ఫరెన్స్ హాల్ నందు మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న నేరాల నివారణ,చట్టపరమైన రక్షణలు మరియు అవగాహన పెంపు లక్ష్యంగా బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమంనిర్వహించబడింది . ఈ కార్యక్రమంలో మహిళలపై గృహహింస,వేధింపులు,డౌరీ కేసులు,లైంగిక దాడులు, సైబర్ నేరాలు మరియు చిన్నారులపై జరుగుతున్న పోక్సో సంబంధిత నేరాల గురించి తెలియజేస్తూ ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.పోలీసులు మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న డయల్ 100,112 ఎమర్జెన్సీ సర్వీసులు,మహిళా హెల్ప్‌లైన్ 181,చైల్డ్ హెల్ప్‌లైన్1098,శక్తి యాప్, వంటి సేవల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..మహిళలు మరియు పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.బాధితులు ఎలాంటి భయం లేకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ వంశీనాథ్, ఎస్సై మహబూబ్ భాషా, మెడికల్ ఆఫీసర్ డా.షాహిన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ,పోలీసు సిబ్బంది, మహిళా పోలీస్,స్థానిక రాణి, తిరుమల దేవి డిగ్రీకాలేజ్,డిగ్రీ కాలేజ్,విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మరిడమ్మ దీవెనలతో నవశకం - 2వ వార్డులో వైభవంగా క్వారీ లారీలు ప్రారంభోత్సవం



తగరపువలస, ఇది కద నిజం : ఏప్రిల్ 29: నమ్మివానిపేట ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. 2వ వార్డు వైకాపా ప్రధాన కార్యదర్శి, (విశాఖ జిల్లా క్వారీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు) నమ్మి. మాధవరావు తన క్వారీ లారీ వ్యాపార ప్రస్థానాన్ని ఘనంగా ప్రారంభించారు. అమ్మవారి ఆశీస్సులతో కొత్త క్వారీ లారీలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.నమ్మి మాధవ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి జీరు వెంకట రెడ్డి,వైకాపా విశాఖ జిల్లా అధికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి, భీమిలి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, జీవీఎంసీ 2వ వార్డ్ ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్ నమ్మి. శ్రీరామ్. జర్నలిస్ట్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ముందు స్థానిక నమ్మివానిపేట గ్రామంలో ఉన్న శ్రీ మరిడమ్మ తల్లి ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి, మెండైన ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య నూతన క్వారీ లారీలను జెండా ఊపి ప్రారంభించారు.నమ్మి మాధవరావు చేపట్టిన ఈ కొత్త వెంచర్ అమ్మవారి దయతో దిగ్విజయంగా సాగాలని, ఆయన మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అతిథులు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.నాయకులు రాకతో సందడి వాతావరణం నెలకొంది అని మాదవ దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నమ్మవానిపేట గ్రామ యూత్ నాయకులు మరియు లారీ అసోసియన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహుడి బ్రహ్మోత్సవాలు

## హంస వాహనంపై ఊరేగిన దేవదేవుడు



నెల్లూరు జిల్లా రాపూరు(ఇది కద నిజం):-నెల్లూరు జిల్లాలోని రాపూరు మండలంలోని "పెంచలకోన క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది! శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా మూడవ రోజుకు చేరుకున్నాయి.బుధవారం ఉదయం అత్యంత విశేషమైన హంస వాహనంపై స్వామి వారు భక్తులకు అభయప్రదానం చేస్తున్నారు. క్షేత్రం నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో పెంచలకోన గిరులు గోవింద నామస్మరణతో మారుమోగుతున్నాయి."?"జ్ఞానానికి అధిపతి అయిన స్వామి వారు, హంస వాహనాన్ని అధిరోహించడం వెనుక ఒక గొప్ప అంతరార్థం ఉంది. పాలలో నుండి నీటిని వేరు చేసే హంస లాగే, మనిషి తన జీవితంలో చెడును వదిలి కేవలం మంచిని మాత్రమే గ్రహించాలని స్వామి వారు ఈ సేవ ద్వారా భక్తులకు దిశానిర్దేశం చేస్తున్నారు. సర్వాలంకార భూషితుడై, శ్వేత వర్ణ హంసపై కొలువైన స్వామి వారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని భక్తులు భావిస్తున్నారు."స్వామి వారి వాహన సేవ ఆలయ మాడవీధుల్లో అత్యంత కోలాహలంగా సాగుతోంది. మాడవీధుల్లో స్వామి వారి ముందు చెక్కభజనలు, కోలాటాలు మరియు వాయిద్యాల సందడి నడుమ ఊరేగింపు సాగుతోంది..ఈ వేడుకల్లో ఆలయ ఉప కమిషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి,సభ్యులు పీర్ల సోమయ్య యాదవ్,చిర్ల వెంకటేశ్వర్లు,బొట్టు పూజిత,తోట ఉమ,శ్రీశైలం భార్గవ రామ్,మోదేపల్లి ఇందిర,కిన్నెర నరసింహరావు,పెమ్మసాని సుగుణమ్మ,మోమిడి దేవీక,ఈతమొక్కల సుగుణమ్మ,బొగ్గల భాస్కర్ రెడ్డి,దొంతల పుష్పాలత,తురిమేర్ల పెంచలయ్య,యాకసిరి అంకమ్మ,ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బంది తదితరులు ఉన్నారు..

# గోదావరిలో మట్టి తవ్వకాలను అడ్డుకున్న నర్సరీ రైతులు



కడియం(ఇది కద నిజం)ఏప్రిల్ :29 తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక సమీపం (వీరవరం రెవెన్యూ పరిధి) గోదావరి నదిలో మట్టి తవ్వకాలను మరోసారి రైతులు అడ్డుకున్నారు. ఇక్కడ మట్టి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా తవ్వకాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై జిల్లా వైకాపా అధ్యక్షులు, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ మంత్రి చెల్లబోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ తవ్వకాలు జరుపుతుంటే నర్సరీ రైతులు అడ్డుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో బుధవారం మరోసారి తవ్వకాలు జరిపేందుకు మిషన్లు, లారీలు సిద్ధంగా ఉండగా రైతులు అన్నందేవుల దినేష్, ఆరేటి వెంకటరావు, గాధా గోవిందరాజు తదితరులు వెళ్లి తవ్వకాలు అడ్డుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులు గోదావరి నదిలో మట్టి తవ్వకాలకు అనుమతి లేదని మాకు చెప్పారని అందువల్ల ఇక్కడ తవ్వడానికి వీలులేదని రైతులు పట్టపట్టడంతో తాత్కాలికంగా మట్టి తవ్వకాలు నిలుపుదల చేశారు.

# ఎండలు మరియు వడగాల్పుల నేపథ్యంలో పరిశ్రమల్లో ప్రత్యేక భద్రతా తనిఖీలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, ఏప్రిల్ 29 : జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న తీవ్రమైన ఎండలు మరియు వడగాల్పుల దృష్ట్యా, పారిశ్రామిక ప్రమాదాలను అరికట్టడానికి మరియు కార్మికుల భద్రతను కాపాడడానికి అధికారుల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పరిశ్రమలలో భద్రత ప్రమాణాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ తో కలిసి పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమల్లో ప్రత్యేక భద్రతా తనిఖీలు (Special Safety Inspections) నిర్వహించాలని పారిశ్రామిక భద్రతా ఆడిట్ బృందాన్ని ఆదేశించారు. ముఖ్యంగా మండే స్వభావం గల పదార్థాలు, పేలుడు పదార్థాలు మరియు ఇతర ప్రమాదకర రసాయనాలతో పనిచేసే కెమికల్, ఫార్మాస్యూటికల్, పెట్రోలియం మరియు గ్యాస్ ఆధారిత పరిశ్రమలపై ఈ తనిఖీ బృందం ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫైర్ హైడ్రంట్లు, ఎక్స్‌టింగ్యుషర్లు మరియు అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థల పనితీరు, కార్మికుల కోసం తాగునీరు, తగిన విశ్రాంతి సమయాలు మరియు రక్షణ పరికరాల లభ్యత, బాయిలర్లు, ప్రెజర్ వెసల్స్, పైప్‌లైన్లు మరియు ఎలక్ట్రికల్ సిస్టమ్స్ యొక్క భద్రత, మాక్ డ్రిల్స్ నిర్వహణ, తరలింపు ప్రణాళికలు మరియు ఆసుపత్రులతో సమన్వయం తదితర అంశాలపై తనిఖీ బృందం తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవి కాలంలో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని, కాబట్టి పారిశ్రామిక భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు కనిపిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మరియు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పరిశ్రమలు అప్రమత్తంగా ఉంటూ కార్మికుల మరియు స్థానిక ప్రజల భద్రతను కాపాడాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం పి.కె.పి ప్రసాద్, జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. వెంకటరమణ, బాయిలర్ల జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ వీరభద్రరావు, ఎపిపిసిబి ఏఈ సూర్యబాల, జిల్లా కార్మిక శాఖ అధికారి సుజాత మరియు డ్రగ్ కంట్రోల్ అధికారి ఇంద్రాణి, సీఈఐజి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో శిశుమందిర్ విద్యార్థుల ప్రభంజనం: విద్యాపీఠం హర్షం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలు ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభను కనబరిచాయి. విడుదలైన ఫలితాల్లో శిశుమందిర్ విద్యార్థులు మేటి ఫలితాలు సాధించి, సంస్థ యొక్క విద్యా ప్రమాణాలను మరోసారి చాటిచెప్పారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని మెజారిటీ పాఠశాలలు అత్యుత్తమ ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేయడం విశేషం.

ఈ విద్యాసంవత్సరం ఫలితాల్లో విద్యాపీఠం పాఠశాలలు వందకు వంద శాతం (100%) ఉత్తీర్ణతను సాధించి రికార్డు సృష్టించాయి. దాదాపు అన్ని పాఠశాలల్లోనూ విద్యార్థులు సామూహికంగా విజయం సాధించడమే కాకుండా, సబ్జెక్టుల వారీగా కూడా మెరుగైన ప్రదర్శన కనబరిచారు. క్రమశిక్షణతో కూడిన విద్య, నిరంతర పర్యవేక్షణే ఈ విజయానికి నాంది అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.


కేవలం ఉత్తీర్ణతే కాకుండా, మార్కుల విషయంలోనూ విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని శిశుమందిర్ స్కూల్స్‌లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు (9.0 ఉూా పైన) సాధించి టాప్ ర్యాంకుల్లో నిలిచారు. ఎటువంటి ఒత్తిడి లేని విద్యా విధానం, భారతీయ సంస్కృతిని జోడించిన బోధన విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఈ ఘన విజయంపై శ్రీ సరస్వతీ విద్యాపీఠం రాష్ట్ర బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను విద్యాపీఠం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ తిరుపతి రావు, కార్యదర్శి అనఘా వేంకట లక్ష్మి, మరియు సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్ రావు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇదే స్ఫూర్తిని కొనసాగించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# సినిమా న్యూస్

## మళ్ళీ వాయిదా పడిన 'టాక్సిక్'

రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'టాక్సిక్'. 'కేజీఎఫ్' సిరీస్‌తో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్న యష్ నుండి వస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, తారా సుతారియా వంటి హాట్ బ్యూటీస్ నటిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై మరింత క్రేజ్ పెరిగింది. నిజానికి ఈ సినిమా ఉగాది కానుకగా విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని కారణాల వల్ల జూన్ 4కి వాయిదా వేశారు. అయితే, గత కొద్ది రోజులుగా మూవీ మళ్ళీ వాయిదా పడబోతోందంటూ వస్తున్న వార్తలపై యష్ అధికారికంగా స్పందించి క్లారిటీ ఇచ్చారు. "సినిమా అయితే సిద్ధంగానే ఉంది, కానీ అంతర్జాతీయ స్థాయిలో పంపిణీ భాగస్వామ్యాల విషయంలో చర్చలు జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి అత్యంత భారీగా విడుదల చేయాలనే ఉద్దేశంతోనే ఈ జూన్ 4 తేదీని మారుస్తున్నాం. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తాం" అని యష్ పేర్కొన్నారు.


KVN PRODUCTIONS MONSTER MIND CREATIONS

There are films we make, and then there are films that remind us why we fell in love with cinema. Toxic has been one such journey. Presenting our film at CinemaCon and witnessing the overwhelming global response reaffirmed what we have always believed-that this film deserves to reach its fullest potential worldwide.

Toxic is complete, and we are currently aligning global distribution and partnerships. In light of this, we have decided to recalibrate our release timeline. While we will not be releasing on June 4 as announced earlier, we will be releasing at a later, globally aligned date. Toxic will come to theatres across the world soon.


At a time when Indian cinema is finding its voice and stepping onto the global stage with such promise, each of us has a responsibility to raise the bar. As an actor - producer, I see this moment as an opportunity to do my part for the Indian film industry and for all of us by taking the time to ensure our film reaches the world with the impact it is meant to have.

Through every step and every change, your support has stayed with me, and I carry it with deep gratitude. Some stories ask for patience. Some journeys demand it. We promise to give you a film to enjoy and celebrate - a film that will stand as a proud moment for Indian cinema.

- YASH

ROCKING STAR YASH
TOXIC
A FAIRY TALE FOR GROWN-UPS
DIRECTED BY GEETU MOHANDAS

ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. దాదాపు రూ. 700 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న 'టాక్సిక్' వాయిదా వెనుక పంపిణీ వ్యూహాలే కాకుండా ఓటీటీ బిజినెస్ కూడా ఒక కారణమని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా డిజిటల్ హక్కుల కోసం ఒక ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 110 కోట్లు ఆఫర్ చేయగా, నిర్మాతలు మాత్రం కనీసం రూ. 250 కోట్లు డిమాండ్ చేస్తున్నారట. బడ్జెట్, యష్ క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని మేకర్స్ ఈ రేటును ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ రేట్ల విషయంలో చర్చలు జరుగుతున్నాయి. ఇవన్నీ సర్దుమనిగాక విడుదల తేదీనికి ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ఈ చిత్రం కేవలం కన్నడ, తెలుగుకే పరిమితం కాకుండా ఏకంగా ఆరు భాషల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా విడుదల కానుంది. పాన్-ఇండియా స్థాయిని దాటి గ్లోబల్ ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు. యష్ తన కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ 'టాక్సిక్' బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డులను తిరగరాస్తుందో చూడాలి.




## గతం నేర్పిన పాఠం
### భయంకరమైన భవిష్యత్తు

భారతీయ చలనచిత్ర రంగంలో సరికొత్త హారర్ ట్రెండ్‌ను సృష్టించిన సినిమా 'తుంబాడ్' . ఈ మూవీ కోసం ఏళ్ల తరబడి వేచి చూస్తున్న అభిమానులకు చిత్ర బృందం ఎట్టకేలకు ఒక క్రేజీ అప్‌డేట్ అందించింది. 'తుంబాడ్ 2' విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 3, 2027న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 2024లో 'తుంబాడ్' రీ-రిలీజ్ అయినప్పుడు బాక్సాఫీస్ వద్ద అది సృష్టించిన సునామీ అందరికీ తెలిసిందే. ఆ ఊపుతోనే హీరో, నిర్మాత సోహం షా ఈ సీక్వెల్‌ను అత్యంత భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. "గతం నేర్పిన పాఠం.. భయంకరమైన భవిష్యత్తు.. ఆకలి పెరుగుతోంది, దురాశ వారసత్వం కొనసాగుతుంది" అనే పవర్‌ఫుల్ క్యాప్షన్‌తో రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.

ఈసారి కేవలం వినాయక్ రావు కథ మాత్రమే కాకుండా, హస్తర్ పురాణాలలోని మరిన్ని రహస్యాలను చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సీక్వెల్‌లో మరో బిగ్ సర్ప్రైజ్ ఏమిటంటే, వర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ ఒక కీలక పాత్రలో నటించబోతున్నారు. సోహం షా, నవాజుద్దీన్ వంటి ఇద్దరు పవర్‌ఫుల్ నటులు తోడవ్వడంతో ఈ సినిమా నటన పరంగా కూడా నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోందని అర్థమవుతోంది. ముంబైలో సుమారు 8 ఎకరాల భారీ సెట్ వేసి, ఒక నగరాన్నే సృష్టించి షూటింగ్ జరుపుతున్నట్లు తెలుస్తోంది. మొదటి భాగానికి సహ-దర్శకత్వం వహించిన ఆదేశ్ ప్రసాద్ ఈ సీక్వెల్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. పెన్ స్టూడియోస్ అధినేత జయంతిలాల్ గడ ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, పెన్ మరుధర్ పంపిణీ బాధ్యతలు చేపట్టారు. భారతీయ సినిమాలో ఒక మైలురాయిగా నిలిచిన హారర్ వరల్డ్, 2027 చివరిలో ప్రేక్షకులను భయపెట్టేందుకు సిద్ధంగా ఉంది.




## ఓటీటీలోకి 'డెకాయిట్'




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన క్రేజీ యాక్షన్ లవ్ స్టోరీ 'డెకాయిట్' ఇప్పుడు ఓటీటీ బాట పట్టింది. థియేటర్లలో రిలీజైనప్పటి నుంచి సాలిడ్ వసూళ్లతో దూసుకుపోయిన ఈ సినిమా, మూడు వారాల తర్వాత కూడా వీకెండ్స్‌లో మంచి బుకింగ్స్ రాబట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా అడివి శేష్ నటన, మృణాల్ గ్లామర్, భీమ్స్ సిసిరోలియో అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమా సక్సెస్‌లో కీలక పాత్ర పోషించాయి. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్క్రీన్స్‌పై అలరించడానికి సిద్ధమైపోయింది.

ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం వచ్చే మే 8 నుంచి అన్ని పాన్ ఇండియా భాషల్లో స్ట్రీమ్ కాబోతోంది. దీనిపై అధికారికంగా అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉన్నప్పటికీ, నెట్‌ఫ్లిక్స్‌లో 'డెకాయిట్' సందడి చేయడం పక్కా అని తెలుస్తోంది. థియేటర్లలో మిస్ అయిన వారు లేదా మరోసారి ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ఎంజాయ్ చేయాలనుకునే వారికి ఇది మంచి ఛాన్స్. సుప్రియ యార్లగడ్డ నిర్మాణంలో వచ్చిన ఈ విజువల్ వండర్ ఓటీటీలో ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి!

## మరోసారి 'ధురంధర్' కాంబో రిపీట్

ప్రస్తుతం ఇండియన్ సినిమాలో టాప్ డైరెక్టర్ల జాబితా తీస్తే రాజమౌళి, సుకుమార్ సరసన వినిపిస్తున్న పేరు ఆదిత్య ధర్. ఫాంటసీ, గ్రాఫిక్స్ హంగులు లేకుండా కేవలం గ్రిప్పింగ్ స్పై డ్రామాతో 'ధురంధర్' సిరీస్‌ను ఇండస్ట్రీ హిట్ గా నిలబెట్టిన ఆయన, ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్ట్ పై క్లారిటీ ఇచ్చారు. అందరూ ఊహించినట్లుగానే ఆయన మళ్లీ తన లక్కీ హీరో రణవీర్ సింగ్‌తోనే జతకట్టబోతున్నారు. ముంబై ఫిల్మ్ సర్కిల్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పటికే తన తదుపరి స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఈ క్రేజీ ప్రాజెక్ట్ 2027 మార్చి నుండి సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది.



వీరిద్దరి కాంబినేషన్‌లో ఇప్పటికే వచ్చిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ఇప్పుడు రాబోయే సినిమా అంతకు మించి ఉంటుందని టాక్. దేశంలోని అగ్ర తారలందరూ ఆదిత్య ధర్‌తో పనిచేయాలని ఉవ్విళ్లూరుతున్నా, ఆయన మాత్రం కథకు తగిన నటీనటులనే ఎంపిక చేస్తానని స్పష్టం చేశారు. 'ధురంధర్: ది రివెంజ్' సాధించిన విజయం ఆదిత్య ధర్ ను గ్లోబల్ లెవల్ డైరెక్టర్ గా నిలబెట్టింది. భారీ యాక్షన్ సీక్వెన్స్ లు, ఇంటెన్స్ డ్రామాతో రూపొందిన ఈ చిత్రం బాహుబలి 2 రికార్డులను సైతం టచ్ చేయడం ట్రేడ్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఇప్పుడు రణవీర్ తో చేయబోయే మూడో సినిమా ఏ స్థాయి రికార్డులను క్రియేట్ చేస్తుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.